05ATP08_05ATP08.qxd 08-09-2025 PM 10:43 Page 1



## బాల్య వివాహాలపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

యల్లనూరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

సంకల్ప కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలపై మహిళా శిశు సంక్షేమ ఆధ్వర్యంలో యల్లనూరు హైస్కూల్‌లో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జి.రాజమని, పి.సి.శాంతమ్మలు బాల్యవివాహాల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఇఒ చంద్రశేఖర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు, విద్యకు సంబంధించి పలు విషయాలను వివరించారు. హెల్త్ సూపర్‌వైజర్ జేయునుభి విద్యార్థులకు ఆరోగ్యంపై పలు సూచనలు ఇచ్చారు. జి.రాజమని బాల్యవివాహాలు, బాలల హక్కులు, చట్టాల గురించి వివరించారు. 18 సంవత్సరాలలోపు అమ్మాయిలకు, 21 సంవత్సరాలలోపు అబ్బాయిలకు వివాహం చేయకూడదని, చేసుకుంటేవాటి వల్ల జరిగే పరిణామాల గురించి, రక్తహీనత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రంగనాయకులు, హైస్కూల్ ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

## "అన్నదాత పోరు" పోస్టర్ల ఆవిష్కరణ



అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

తనకల్లు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల కన్వీనర్లు, వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు, రైతు సంఘం నాయకులు ఆధ్వర్యంలో "అన్నదాత పోరు" పోస్టర్లను వైకాపా మండల కన్వీనర్ అశోకవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని నెరవేర్చేవరకు రైతు పక్షాన నిలబడతామన్నారు. అంతేకాకుండా రేపు కదిరిలో రైతుల పక్షాన కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బిఎస్ మక్బూల్ ఆధ్వర్యంలో జరగబోయే "అన్నదాత పోరు" కార్యక్రమానికి మండల రైతు సోదరులు, వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, జెడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, ఉప సర్పంచులు, సింగిల్ విండో నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, అనుబంధ విభాగాల కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, మాజీ వాలంటీర్లు, మండల కమిటీ సభ్యులు, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఉదయం 8.30 గంటలకు తనకల్లు వైఎస్ఆర్ సర్కిల్ నుండి కదిరికి బయలుదేరి వైసిపి కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బిఎస్ మక్బూల్‌అహ్మద్ ఆధ్వర్యంలో ర్యాలీగా ఆర్డీఒ కార్యాలయం వద్దకు చేరుకుని యూరియా కొరత, సబ్సిడీ విత్తనాలు, ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత పంటల బీమా, తదితర రైతు సమస్యలపై వినతిపత్రం అందచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని అశోక్‌వర్ధన్‌రెడ్డి తెలిపారు.

## 12.6 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ

తనకల్లు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



యూరియా పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని ఈతోడు, బాలసముద్రం గ్రామాల్లో 12.6 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయాధికారి భారతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోర్ల కింద పంట సాగుచేసిన రైతుల అవసరాల నిమిత్తం ప్రభుత్వం రాయితీపై పంపిణీ చేయడం జరిగిందన్నారు. నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలు తెలిపారు. 45 కిలోల యూరియాలో ఉన్న నత్రజని 500 ఎంఎల్ బాటెల్ ద్వారా అందుతుందని కావునా రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఏఒ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తనకల్లు తహాశీల్దార్ షాబుద్దీన్, ఎస్ఐ గోపినాథ్, పోలీస్ సిబ్బంది, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు సోంపాళ్యం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు,

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శిని సన్మానించిన జిల్లా అధ్యక్షులు

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త



రాష్ట్ర కార్యదర్శి యల్ ఎం మోహన్ రెడ్డిని సన్మానిస్తున్న అనంత

వైఎస్ఆర్సిపి కళ్యాణదుర్గం సీనియర్ నాయకులు యల్ ఎం మోహన్‌రెడ్డిని వైఎస్ఆర్ సీపీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర కార్యదర్శిగా నియమించడంతో పాటు రాయదుర్గం, తాడిపత్రి నియోజకవర్గాలకు అబ్జర్వర్ గా నియమించడంతో ఆయన సోమవారం అనంత జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే అయినా అనంత వెంకట్రామిరెడ్డి ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేయడంతో అనంత వెంకట్రామిరెడ్డి, యల్ ఎం మోహన్ రెడ్డిని శాలువా కప్పి సన్మానించి, కళ్యాణ్‌దుర్గం నియోజకవర్గంలో పాటు, మీకు నియమించిన రాయదుర్గం, తాడిపత్రి నియోజకవర్గాలలోని వైఎస్ఆర్ సీపీ నాయకులకు కార్యకర్తలకు అందరికీ అందుబాటులో ఉండి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎల్ ఎం మోహన్ రెడ్డికి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి తెలియజేశారు.

## విశేష అలంకరణలో బుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన బుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వెండిముఖ కవచంతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్, కమిటీ సభ్యులు రంగనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

పెద్దవడుగూరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు, పురుగు మందులు, ప్రత్యామ్నాయవిత్తనాలు రైతులకు అందుబాటులో వుంచాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు పెద్దవడుగూరు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఉషారాణికి మండల సిపిఐ నాయకులు సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు వై.సూర్య నారాయణరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి వి.వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ యూరియా కొరతతో రైతులు బ్లాక్ మార్కెట్‌లో కొనలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పత్తి దిగుమతి సుంకం తగ్గించడం వల్ల పెద్దవడుగూరు మండల వ్యాప్తంగా గత మూడు సంవత్సరాల నుండి గిట్టుబాటు లేక ఇండ్లలోనే పత్తి నిల్వలు పేరుకుపోయి రైతులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. రైతులు పంటలు వేయలేక ప్రత్యామ్నాయ విత్తనాలు వేయాలని ఎదురుచూస్తుంటే పెసర, అలసంద, ఉలవ, సజ్జ, జొన్న కొర్ర, రాగి, తదితర ప్రత్యామ్నాయ విత్తనాలు ఇంతవరకు రైతు సేవాకేంద్రాల్లో అందుబాటులో వుంచలేదన్నారు రైతులకు గత నెల విడుదలైన ఫసల్ బీమా 77.49 కోట్ల రూపాయలు ఎంతవరకు రైతులు ఖాతాలో జమ చేయడానికి ఎంత నిర్లక్ష్యమో ఒకసారి ఆలోచన చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలి రైతు సేవా కేంద్రాల్లో యూరియాతో పాటు కాంప్లెక్స్ ఎరువులు, పురుగుమందులు, ప్రత్యామ్నాయ విత్తనాలు రైతులు అందుబాటులో వుంచి తక్షణమే రైతులకు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఓబిరెడ్డి, రంగనాయకులు, హుస్సేన్‌పీరా, మల్లికార్జున, నాగేంద్ర, శంకర, రఘురామయ్య, నాగేంద్ర, సుధాకరగౌడు, రంగస్వామి, అల్లాబకాష్, రంగనాయకులు, నారాయణస్వామి, ఆదిరంగారెడ్డి, ఆదినారాయణ, మధుసూదన్‌రెడ్డి, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత పోరు పోస్టర్లు ఆవిష్కరణ



అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

యాడికి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు యాడికి మండల కేంద్రంలో వైకాపా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వెన్నపూస వెంకటరామిరెడ్డి, వైకాపా యాడికి మండల కన్వీనర్ ఎం.సంజీవరాయుడు ఆధ్వర్యంలో అన్నదాత పోరు పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోన శివారెడ్డి, పి.నాగిరెడ్డి, పేరం వాసుదేవరెడ్డి, బిసి మల్లికార్జున, రంగస్వామి, మనోహర్‌రెడ్డి, కె. రామకృష్ణ, కొండారెడ్డి, సాంబశివుడు, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

ముదిగుబ్బ. ఆగస్టు 8,ప్రభాతవార్త



మృతి చెందిన డ్రైవర్ మాధవన్

మండల పరిధిలోని ఎన్ఎస్పి కొట్టాల వద్ద తమిళనాడుకు చెందిన లారీ డ్రైవర్ మాధవన్ తన లారీని రోడ్డు ప్రక్కన నిలబెట్టి పక్కనే ఉన్న త్రాగునీటి కోసం రోడ్డు దాటుతుండగా మరో వాహనం అతివేగంతో రావడంతో రోడ్డు దాటుతున్న మాధవన్ ను ఢీకొనడంతో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పట్నం పోలీసులు తెలిపారు సమాచారం అందుకున్న పట్నం పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతి చెందిన మాధవన్ ను కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అనంతరం వారి బంధువులకు తెలిపి, కేసు నమోదు చేశారు.

## రైతులకు యూరియా పంపిణీ

అమడగూరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



యూరియా పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని చినగాని పల్లిపల్లి పంచాయతీలోని రైతులకు సోమవారం వ్యవసాయాధికారులు యూరియా పంపిణీ చేశారు. ప్రతి రైతుకు యూరియా సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారులు తెలిపారు, ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొంచెం సమయాన్ని పాటిస్తే అందరికీ అందుబాటులో యూరియా పంపిణీ జరుగుతుందని వ్యవసాయాధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఏడిఏ సనాఉల్ల, మండల వ్యవసాయాధికారి వెంకటరమణాచారి, ఏఇఒ రమేష్‌నాయక్, విఎస్ఏ షమింతాజ్, ఎంపిఇఒ అరవింద్, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని సిపిఐ నాయకుల వినతి

యాడికి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

యాడికి మండల కేంద్రంలోని 15వ వార్డుతో పాటు పలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ నాయకులు సోమవారం పంచాయితీ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మేంద్రకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్‌రఫీ మాట్లాడుతూ జిల్లాలోనే యాడికి అతిపెద్ద మేజర్ పంచాయతీ అని ప్రభుత్వాసుపత్రి వెనుక భాగంలో, పలు కాలనీల్లో పందులు స్వైర విహారం చేస్తూ, కాలువలు అపరిశుభ్రతతో తాండవిస్తున్నాయని, అపరిశుభ్రత వలన దోమలు పెరగడం వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, వంటి విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. గ్రామంలోని ప్రజలకు విష జ్వరాలు అధికం కావడంతో ఆసుపత్రులకు క్యూ కడుతున్నారని, కాలనీలలో పాములు తిరుగుతున్నాయని అందువలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. రాత్రి సమయంలో పట్టణంలో వీధి కుక్కలు ప్రజలను కరుస్తుండడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కుల్లాయిరెడ్డి, సిపిఐ నాయకులు నబిరసూల్, పుట్లూరు నరసింహులు, వెంకటస్వామి, రామయ్య, పామిశెట్టి జయరాముడు, బండారు చెన్నమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం



రైతు మిత్ర ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

కదిరి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం రైతులకు యూరియా సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్ విమర్శించారు. సోమవారం పట్టణంలో యూరియా అందించాలని కోరుతూ రైతు మిత్ర వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతాంగానికి సకాలంలో ఎరువులు అందించక పోవడం శోచనీయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని, అధికారంలోకి రాకముందు రైతే రాజు, రైతు లేనిదే రాజ్యం లేదని ప్రగల్భాలు పలికారని, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు తుంగలోకి తొక్కారన్నారు. ప్రభుత్వ విధానాలతో రైతులు ప్రతి ఏటా అప్పుల ఊబిలోకి కూరుకుపోయి కోలుకోలేని స్థితిలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలపై దృష్టి సారించి రైతు డిమాండ్లను తక్షణమే పరిష్కారం చేయాలని జిల్లాలోని ప్రతి రైతుకు ప్రత్యామ్నాయ పంటలకు నాణ్యమైన విత్తనాలను ఉచితంగా అందించాలని జిల్లాకు తగినంత ఊరియా రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ స్మార్ట్ విద్యుత్ మీటర్లను బిగించే ప్రక్రియ తక్షణమే రద్దు చేయాలని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరంతోపాటు రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు పూర్తి అయ్యేందుకు అవసరమయ్యే నిధులను విడుదల చేయాలన్నారు. ఎన్నికల వాగ్దానంగా ప్రకటించిన ప్రతి రైతుకు రూ.20వేలు సాగు సాయం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు, ఎరువులు పురుగుల మందులు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రైతులతో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి పవన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప, సిపిఐ సహాయ కార్యదర్శి ఆసన్, పట్టణ కార్యదర్శి మియాకతలి, సహాయ కార్యదర్శి మధునాయక్, మనోహర్‌నాయక్, రమణలు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలి



తాసిల్దార్ రెడ్డి శేఖర్ కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

తలుపుల, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు యూరియాను రైతులకు సరిపడా అందజేసి కొరత లేకుండా చూడాలని సిపిఐ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి అంజన్ బాబు ఆధ్వర్యంలో తాసిల్దార్ రెడ్డి శేఖర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలలో ప్రభుత్వం అందించే ధరకే అమ్మాలి అన్నారు. అదేవిధంగా కొన్ని షాపుల యజమానులు రైతుల నుంచి అధిక ధరలకు అమ్ముతున్నారని తెలిపారు. అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సకాలంలో యూరియాను అందించాలని తెలిపారు. యూరియాను రైతులకు సకాలం అందించకపోతే ఉద్యమాలు చేపడతామని రైతులు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్వి రమణ, సిద్దయ్య, ఖాదర్ బాషా, వెంకటనారాయణ, దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## నానో యూరియా పై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తలుపుల, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త

మండల పరిధిలోని పులిగిండ్లపల్లి రైతు సేవా కేంద్రం నందు వరి సాగు చేసిన రైతులకు నానో యూరియా పై మండల వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నానో యురియా వాడే విధానం, వాటి ప్రయోజనాలు, ఫలితాల గురించి రైతులకు తెలియజేశారు. నానో యూరియా వాడే విధానాన్ని వివరిస్తూ లీటరు నీటికి నాలుగు ఎం.ఎల్ నానో యూరియా కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు. డ్రిప్ సౌకర్యం ఉన్న రైతులు డ్రిప్ ద్వారా వదులుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో యూరియా దొరకడం కష్టంగా ఉంది. దానిని దృష్టిలో పెట్టుకొని యూరియా కోసం వేచి చూడకుండా నానో యూరియాను వాడితే మంచి దిగుబడిన సైతం పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాఘవేంద్ర నాయక్, వి ఏ ఏ ఇంతియాజ్, రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శికి సన్మానం



పంచాయతీ కార్యదర్శిని సన్మానించిన దృశ్యం

పుట్లూరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

పుట్లూరు మండలం కందికాపుల గ్రామంలో గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వసుంధర పదోన్నతి పొందారు. పదోన్నతిపై తాడిపత్రి మండలం దిగువపల్లి గ్రామ పంచాయతీకి గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శిగా బదిలీ కావడంతో సోమవారం సన్మాన కార్యక్రమాన్ని సచివాలయంలో నిర్వహించారు.

సర్పంచు శివరామయ్య ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శిని శాలువా, పూలమాలలతో సత్కరించారు. పంచాయతీలో ఎటువంటి సమస్యలున్నా సచివాలయం సిబ్బందిని సమన్వయం చేసుకొని పంచాయతీ అభివృద్ధి కొరకు ఆమె చేసిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు కృష్ణవేణి, భూషణ్, షెక్షావలి, వెంకటకృష్ణ, వనిత, లోకేశ్వరి, శ్రీనివాసులరెడ్డి, భార్గవి, రంగనాథ, తదితరులు పాల్గొన్నారు.

## ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తా

- శాప్ చైర్మన్ రవినాయుడు



ఎమ్మెల్యే కందికుంటతో మాట్లాడుతున్న షాప్ చైర్మన్ రవినాయుడు

కదిరి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

కదిరిలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి సిఎస్ఆర్ సహకారంతో కృషి చేస్తానని షాప్ చైర్మన్ రవినాయుడు పేర్కొన్నారు. సోమవారం స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహంలో పలువురు క్రీడాకారులు, షాప్ చైర్మన్ రవినాయుడు, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్రీడాకారులకు క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తున్నారన్నారు. క్రీడల పట్ల విద్యార్థుల ఉత్సాహం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని, కదిరిలో ఇండోర్ స్టేడియం ప్రతిపాదనకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థిని, విద్యార్థులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని, వీరికి అన్ని రకాల సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. క్రీడలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గమని, క్రీడా వేదికలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం అంకిత భావంతో పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో డిఎస్‌డిఒ ప్రభు, కోచ్‌లు పాల్గొన్నారు.

## పార్క్ సమీపంలోని రోడ్డును పరిశుభ్రంగా ఉంచాలి

- కార్మికులకు తెలిపిన డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబు.



పరిసరాల పరిశుభ్రత పనులను పరిశీలిస్తున్న అధికారులు.

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీ పరిధిలో హెలికాప్టర్‌లో దిగి మెయిన్ రోడ్డు నుంచి సభ స్థలానికి చేరుకోవడం జరుగుతుందని కావున ఆయన పర్యటన సందర్భంగా అనంత అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయము నుంచి పార్క్ సమీపంలోని రోడ్లు అన్ని పరిశుభ్రంగా ఉంచాలని అనంత అర్బన్ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, డిపిఒ, డి ఎల్పిఒ,తెలియజేయడంతో సోమవారం డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబు రోడ్లన్నీ దగ్గరుండి పంచాయతీ కార్మికులతో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు వచ్చి పోయేంతవరకు ఎమ్మెల్యే కార్యాలయం నుంచి పార్కు సమీపంలోని రోడ్లన్నీ ప్రతిరోజు శుభ్రం చేస్తూ ఆ ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్మికులకు తెలియజేశారు.

## మెయిన్ రోడ్లు శుభ్రం చేయడంలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదు

- కార్మికులకు తెలిపిన పంచాయతీ కార్యదర్శులు



పరిసరాలు పరిశుభ్రత పనులను పర్యవేక్షిస్తున్న పంచాయతీ కార్యదర్శులు.

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీ పరిధిలో హెలికాప్టర్ లో దిగి మెయిన్ రోడ్డు నుంచి సభ స్థలానికి చేరుకోవడం జరుగుతుందని కావున ఆయన పర్యటన సందర్భంగా రుద్రంపేట పంచాయతీలోని మెయిన్ రోడ్లు అన్ని పరిశుభ్రంగా ఉంచాలని అనంత అర్బన్ ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ తెలియ జేయడంతో గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శులు యు.హిదయతుల్లా, బాబాఫక్రుద్దీన్, మహమ్మద్ రఫీ, శ్రీధర్ రావు,గ్రేడ్ 2 పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలి, గ్రేడ్ 3 కార్యదర్శులు మల్లికార్జున, గోవిందరాజులు సోమవారం మెయిన్రోడ్లన్నీ దగ్గరుండి పంచాయతీ కార్మికులతోశుభ్రంచేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సీఎం చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకువచ్చి పోయేంతవరకు రుద్రంపేట లోని మెయిన్ రోడ్లన్నీ ప్రతిరోజు శుభ్రం చేస్తూ ఆ ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంచి, పరిసరాలు పరిశుభ్రత విషయంలో ఎలాంటి లోటు పాట్లు ఉండకూడదని పంచాయతీ కార్మికులకు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో గ్రేడ్ 5 కార్యదర్శులు, పంచాయతీ కార్యాలయాల సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## అన్నదాత పోరు ర్యాలీని విజయవంతం చేయండి

- రాప్తాడు నియోజకవర్గం పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షుడు మూలి లోక్ నాథ్ రెడ్డి.

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త



మూలి లోక్‌నాథ్‌రెడ్డి

వైయస్సార్సీపి అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు అనంతనగరంలో నిర్వహించే అన్నదాత పోరు కార్యక్రమానికి రాప్తాడు నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పుట్టపర్తి జిల్లా కార్యదర్శి నీరు గంటి నారాయణరెడ్డి, రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు మూలి లోక్ నాథ్ రెడ్డి, రాప్తాడు నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షులు ఉట్టి బాలకృష్ణ, మండల కన్వీనర్లు పవన్ కుమార్, గోవింద్ రెడ్డి, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని రైతుల సమస్యలు పరిష్కారం కోసం సెప్టెంబర్ 9 న అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించాలని వైయస్సార్సీపి అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు, అదేవిధంగా రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో యూరియా కొరత, జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉదయం 10:00గంటలకు అనంతపురములోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వద్ద నుంచి వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో ర్యాలీ కార్యక్రమం ప్రారంభమై టవర్ క్లాక్ మీదుగా ఆర్ డి ఓ కార్యాలయానికి చేరుకొని ఆర్ డి ఓకి వినతి పత్రం అందజేయడం జరుగుతుందని కావున,ఈ కార్యక్రమంలో నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు మరియు రైతులు తప్పక పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

06ATP27_06ATP27.qxd 08-09-2025 PM 10:44 Page 1



# యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**బత్తలపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



గోడౌన్‌లో యూరియాను పరిశీలిస్తున్న తహసిల్దార్

రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైనంత మేర అందుబాటులో ఉందని తాసిల్దార్ స్వర్ణలత పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రామాపురం గ్రామంలో యూరియాను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహాశీల్దార్ స్వర్ణలత, మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని రైతుల అవసరం మేరకు తగినంత యూరియా అందుబాటులో ఉన్నదని, రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు . అనంతరం రామాపురం గ్రామంలో జరుగుతున్న ఈ పంట నమోదు ను పరిశీలించి త్వరితగతన పూర్తి చేయాలని వీఆర్వో, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ని ఆదేశించారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 12966 ఎకరాలు క్రాప్ బుకింగ్ చేసినట్లు తెలిపారు. ఈ పంట నమోదు ఆవశ్యకతను తెలియజేసి, రైతులు తప్పనిసరిగా తమ పంటను ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలన్నారు.

# 10 న చంద్రబాబు సభను విజయవంతం చేయండి

## టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి

**అమరాపురం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి మండల కన్వీనర్ దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు కార్యకర్తల సమావేశం సోమవారం టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో భాగంగా ఈనెల10వతేదీ అనంతపురం నకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని మంత్రులు ఎమ్మెల్యేలు విచ్చేస్తున్న తరుణంలో మండలం నుండి అత్యధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు తరలి వెళ్లి విజయవంతం చేయాలని కోరారు. పార్టీ అధిష్టానం గ్రామపంచాయతీల వారిగా బస్సుల సౌకర్యాన్ని కూడా కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మండలంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో అధిష్టానం కృషి చేయడం లేదని ప్రతి గ్రామపంచాయతీలో అనేక సమస్యలతో పాటు సిసి రోడ్లు వేసి ఏడాది గడుస్తున్నా కూడా బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నాయకులు మండల కన్వీనర్ మరియు ముఖ్య నాయకుల దృష్టికి తీసుకుని వచ్చారు. ముఖ్యమంత్రి సభ అనంతరం గ్రామపంచాయతీ లోని ముఖ్య ముఖ్య నాయకులను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వద్దకు వెళ్లి చర్చించేందుకు కృషి చేస్తామని మండల కన్వీనర్ కృష్ణమూర్తి , శివరుద్రప్పలు తెలియజేయడంతో నాయకులు సమ్మతించారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి మండల కన్వీనర్ శివ రుద్రప్ప, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, జడ్పిటిసిపి. ఆర్. నరసింహామూర్తి, మండల క్లస్టర్ కో కన్వీనర్లు మంజు తారక్, చన్నప్ప, మారుతి ప్రసాద్, సింగల్ విండో డైరెక్టర్ దాదాపీర్, పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షుడు రఘు,కెంకెరతమ్మరాయప్ప, సర్పంచ్ లోకేష్,కుమార్ స్వామి, గొల్లమారనపల్లి రామచంద్రప్ప, తిప్పజ్జ, ఎంపిటిసి ఓంకార్ స్వామి, చెరువు సంఘం అధ్యక్షులు గురుసిద్ధప్ప, ఈరమల్లప్ప, సీతారామప్ప, శివరామప్ప,మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, మాలింగప్ప, మాజీ సర్పంచులు హనుమంతప్ప, పాండురంగప్ప, మాజీ డీలర్ శ్రీనివాస్, డీలర్లు నాగరాజ్ రమేష్, మోహన్ , సురేష్, నరేష్, గోవిందప్ప, పేలుబండ రామన్న,గోవిందప్ప,కెంకెర నింగేగౌడ, పంచాయతీ కన్వీనర్లు రవి ప్రకాష్, నగేష్ ,గౌడనకుంట నాగరాజు,యంజారప్ప, టిడిపి నాయకులుఉప్పార్లపల్లి శివకుమార్, చన్న బసప్ప,వివేక్, రామాంజనేయులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో ఎరువులు అందించలేని కూటమి ప్రభుత్వం

**బత్తలపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



బత్తలపల్లి తహసీల్దార్ స్వర్ణలతకు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నేతలు, రైతులు

రైతాంగానికి సకాలంలో కూటమి ప్రభుత్వం ఎరువులు అందించకపోవడం శోచనీయమని సీపీఐ నాయకులు ఆరోపించారు. సోమవారం రైతులకు ఎరువులు నమకూర్చలేరా? అంటూ తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ స్వర్ణలతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, సీపీఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. అధికారంలోకి రాక ముందు రైతే రాజు, రైతు లేనిదే రాజ్యము లేదు అని గొప్ప ప్రగల్భాలు పలికారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు ఆవిరయ్యాయన్నారు. ప్రభుత్వ విధానాల కారణంగా రైతులు ప్రతి యేటా అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యల వైపు మల్లుతున్నారన్నారు. రైతుకు ధైర్యాన్ని సమకూర్చేది ఎన్నడూ లేదు ఈ కారణంగా ప్రతి సంవత్సరం సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోతోందన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మే వ్యాపారులపైన కఠిన చర్యలు చేపట్టేలా చట్టం రూపొందించాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలపైన పూర్తిగా దృష్టి సారించి రైతు డిమాండ్లను తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు గోగుల సన్నపెద్దన్న, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సాకే రాదుకృష్ణ. రైతు సంఘం మండల కార్యదర్శి సాకే సత్తెప్ప, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బత్తల నాగభూషణ, సీపీఐ నాయకులు సాకే నారాయణ, జయమ్మ, నరసింహులు, కేశవరెడ్డి, పి.నరసింహులు, నారాయణమ్మ, ప్రభావతి, పుల్లమ్మ, పెద్దన్న, రామాంజనేయులుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# కంబదూరులో క్రైమ్ బ్రాంచ్ పోలీసుల సోదాలు

**కంబదూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

కంబదూరు మండల కేంద్రంలో గత కొద్దిరోజుల క్రితం పలు ఇళ్లల్లో అనంతపురం క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సోదాలు చేపట్టడంతో స్థానికంగా కలకలం రేపుతుంది. పలు కీలక కేసుల విచారణలో భాగంగా తనిఖీలు చేపట్టినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఇప్పటికే పలువురిని అరెస్ట్ చేసినట్లు సమాచారం. పూర్తి వివరాలు పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

# సకాలంలో జరిగిన వాటర్ షెడ్ పనులు...!

- అధిక వర్షాలతో నిండిన చెక్ డ్యాంలు, కుంటలు...!
- బోరు బావుల్లో పెరిగిన భూగర్భ జలాలు...
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు...!

**ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



ఇటీవల కురిసిన వర్షాలతో గ్రామీణ ప్రాంతాలలో జలకల సంతరించుకుంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వాటర్ షెడ్ పథకం కింద నిర్మించిన చెక్ డ్యాంలు కుంటలు నీటితో



కళకళలాడుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామంలో వాటర్ షెడ్ పనులు ఊబందుకున్నాయి కొండ ప్రాంతాల్లో చెక్ డ్యాములు నిర్మించడంతో ప్రస్తుతం కురిసిన వర్షాలకు నీరు చేరి పంట పొలాలలో ఫారం పండ్లు కుంటలు తవ్వించారు భూగర్భ జలాలు పెరిగేందుకు దోహదపడే పనులు చేపట్టారు ధర్మవరం మండలం ఏలుకుంట్ల బుడ్డారెడ్డిపల్లి తనకంటి వారి పల్లి నేలకోట నేలకోట తండా పరిధిలో వాటర్ షెడ్ ప్రాజెక్టు పథకం అమలు ఉంది కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ గ్రామాల పరిధిలో రెండు కోట్ల నిధులతో పనులు చేపట్టారు ఫారం పనులు కుంటలు నారవులకు రాతి కట్టడాలు తదితర పనులు చేపట్టారు. పెరిగిన భూగర్భ జలాలు..... వాటర్ షెడ్ పథకంలో చేపట్టిన పనులతో భూగర్భ జలాలు పెరిగాయి బావుల్లో సమృద్ధిగా నీరు రావడంతో పంటలు సాగుకు అనుకూలంగా ఉందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు బుడ్డారెడ్డిపల్లిలో బావులు నుంచి నీరు ఉబికి వస్తోంది గ్రామాల చుట్టూ కొండలు ఉండడంతో గతంలో మీరు అందుబాటులో లేక పంటలు సాగు చేసుకోలేకపోయామని ప్రస్తుతం వాటర్షెడ్ పథకం లో చేపట్టిన చెక్ డ్యాములు ఫారం పనులు కుంటలు ఏర్పాటు చేసుకోవడంతో అవి నిండి జలకలను సంతరించుకున్నాయని రైతులు చెబుతున్నారు బావుల్లో నీరు పెరగడంతో రైతులు మామిడి చీని వేరుశనగ కూరగాయలు పండించుకుంటున్నారు. వాటర్ షెడ్ పథకం రైతులకు వరం....వాటర్ షెడ్ పథకం రైతులకు వివరంగా నిలుస్తుంది మా గ్రామంలో ప్రతి రైతు పొలంలో నీరు నిలువ ఉండేందుకు ఫారం పండ్లు తవ్వించాం కొండ ప్రాంతాల్లో టకౌట్ పాంన్లు నిర్మించాం రైతుల సహకారంతో ఈ పథకానికి ముందుకు తీసుకు వెళ్తున్నాము చెక్ డ్యాములు కుంటలు వర్షపు నీటితో నిండడంతో భూగర్భ జలాలు పెరిగి రైతుల వరి చేని మామిడి అరటి పంటలు సాగు చేసుకుంటున్నా ం బోర్లలో నీరు పెరగడంతో రైతులు పనులు చేసుకుంటూ ఆనందంగా ఉన్నారు.పాతాళం నుంచి భూతాళం పైకి...ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వంకలు వాగులు చెక్ డ్యాములు చెరువులు నిండిపోయాయి దీంతో భూగర్భ జలాలు పెరిగాయి . ఆరకొరగా వస్తున్న బోరు బావులు పూర్తిస్థాయిలో రీఛార్జ్ అయ్యాయి కొన్నిచోట్ల మోటర్ లేకుండా కేసింగ్ పైపు ద్వారా నీరు ఉబికి వస్తుంది మండల పరిధిలోని బుడ్డా రెడ్డి పల్లెలో గ్రామ రైతు దేవరపల్లి శ్రీనివాస్ రెడ్డి పొలం లో బోరుబావి నుంచి పాతాళ గంగ ఉబికి వస్తోంది. ఇటీవలే ఆ రైతు బోరుబావని తవ్వించారు ఇంకా మోటర్ కూడా బిగించలేదు ఇటీవల కురిసిన వర్షాలకు అతడి పొలం చుట్టూ ఉన్న చెక్ డ్యాములు వంకలు పొంగి కొల్లాయి దీంతో బోరుబావి నుంచి అమాంతంగా మీరు వస్తున్నట్లు ఆ రైతు ఆనందం వ్యక్తం చేశారు.

# సూపర్ సిక్స్ సభకు మహిళలు అందరూ తరలిరండి...!

## 25వ వార్డులో బొట్టుపెట్టి ఆహ్వానించిన తెలుగుమహిళలు.

**ధర్మవరం,సెప్టెంబరు 8(ప్రభాతవార్త)**



బొట్టు పెట్టి సీఎంసభకు తరలిరావాలని ఆహ్వానిస్తున్న 25వ వార్డు తెలుగు మహిళలు.

అనంతపురంలో ఈనెల 10న నిర్వహించే సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభకు పెద్దఎత్తున తరలిరావాలని 25 వార్డులో తెలుగుమహిళలు బొట్టుపెట్టి ఆహ్వానించారు. సోమవారం 25వ వార్డులోని ప్రియాంకనగర్, హమాలీకాలనీ, లక్ష్మీ చెన్నకేశవపురం ప్రాంతాలలో ఆ వార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేని ప్రసాద్నాయుడు ఆధ్వర్యంలో తెలుగు మహిళలువిజయలక్ష్మి, పుష్పలత, సుజాత, రాజేశ్వరి,రక్షిత, సుశీల, నాగమణిలు ఇంటింటికివెళ్లి బొట్టు పెట్టి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బహిరంగ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. అనంతరం భీమనేని ప్రసాదానాయుడు మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చిన 14నెలల కాలంలోనే ఇచ్చినసూపర్ సిక్స్ హామీలతో పాటు అనేక హామీలను సీఎం చంద్రబాబునాయుడు నెరవేర్చారన్నారు. తల్లికివందనం, ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక కార్యక్రమాలతో మహిళలు చాలా ఆనందంగా ఉన్నారన్నారు. సూపర్‌సిక్స్ హామీలఅమలు గురించి చెప్పడానికే బహిరంగసభను సీఎం నిర్వహిసు న్నారన్నారు.సీఎం చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమంతో రాష్ట్రాన్ని ముం దుకు తీసుకెళ్తున్నారన్నారు. చంద్రబాబు మరో 15 ఏళ్లు సీఎంగా ఉంటే రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతారన్నారు. అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గంలో అభివృద్ధి కోసం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ పనిచేస్తూ పార్టీని, కేడర్ను మరింత ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఈకార్యక్రమలోనాయకులు చీమల రామాంజి, క్లస్టర్ రామాంజి, చీమలసూరి, గడ్డంసూరి, అమర్, పందిపోటురవి, బీమా తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం..

**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



విద్యార్థులతో అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న గ్రంథాలయ అధికారి..

పట్టణంలో ప్రధాన గ్రంథాలయం నందు అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ వేడుకలను గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అక్షరాస్యత ప్రాధాన్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వివిధ రకాల పుస్తక ప్రదర్శనను కూడా ఏర్పాటు చేసి, వివిధ అజెండాలతో కూడిన పుస్తకాలను విద్యార్థి విద్యార్థులకు చదివించడం, సంపూర్ణ అక్షరాస్యత ప్రాధాన్యతలో ప్రతి ఒక్కరూ అభ్యసన చేయాలని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రాము, నరసమ్మ, రమణ నాయక్, గంగాధర్, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోషకాహార లోపాన్ని తగ్గిద్దాం

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పోషకాహార విలువలు పై మాసోత్సవ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము)సెప్టెంబర్,8 ప్రభాతవార్త:**

పోషకాహార లోపాన్ని తగ్గించడం, సమాజంలో పోషకాహారం పై అవగాహనను పెంచడం ముఖ్యమని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు.సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవం 2025 పోస్టర్ ను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ విడుదల చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ్‌ను సమగ్రంగా చూడటం, ఇది ఆరోగ్యకరమైన ఆహారాలు, స్థూలకాయ నివారణ, పర్యావరణం, సమానత్వం మరియు సాధికారతపై దృష్టి సారిస్తుందని భావిస్తున్నారు. సెప్టెంబరు 12 నుంచి అక్టోబర్ 11 వరకు కార్యక్రమాలు నిర్వహించబడతాయి,పోషణ్ అభియాన్ కింద నిర్వహించబడే ఈ జాతీయ కార్యక్రమం, పోషకాహార లోపాన్ని తగ్గించడం, సమాజంలో పోషకాహారం పై అవగాహనను పెంచడం ముఖ్యమని తెలిపారు. అదేవిధంగా జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల మాట్లాడుతూ పౌష్టికాహార మాసోత్సవం కార్యక్రమాలు నెలరోజులపాటు 5 అంశాల పైన జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించ బడతాయన్నారు. ఉబకాయం,పోషణ్ బీ పడాయి బీ ,పర్యావరణం పోషకాహారం,నవజాతి శిశువు పిల్లలు ఆహారం ఇవ్వటం, పోషణలో పురుషుల భాగస్వామ్యం లాంటి ఐదు అంశాల పైన అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా ఇవ్వబడుతాయని తెలిపారు. జన్ ఆందోళన్ పోర్టల్ నందు ఫొటోస్ ను అప్లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్, పిడి ఐసిడిఎస్ ప్రమీల, ఇంఛార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవో సువర్ణ, డిపిఓ సమత, డి సి పి ఓ మహేష్ , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆలస్యం లేకుండా రోగులకు సేవలు అందించండి

## నూతన అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్ 108 అంబులెన్స్ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

**శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము)సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:**



అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్ 108 అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

ఫోన్ కాల్ అందగానే ఆలస్యం లేకుండా రోగులకు సేవలు అందించి విలువైన ప్రాణాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో నూతన అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్ 108 అంబులెన్స్ ను కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ 108 అంబులెన్స్ లోపలికి వెళ్లి అందులో ఉన్న అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్ పరికరాలను, వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాలో ప్రస్తుతం 108 వాహనాలు 33 ఉన్నాయని, వీటి ద్వారా ప్రజలకు అత్యవసర వైద్యసేవలు నిరంతరంగా అందుతున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సేవలను భవ్య హెల్త్ కేర్ సర్వీసెస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అందిస్తున్నారని తెలిపారు. ప్రజలకు అత్యవసర సమయంలో త్వరితగతిన నాణ్యమైన వైద్యసేవలు అందించడానికి 108 అంబులెన్స్ సేవలు ఎంతో కీలకంగా మారాయన్నారు. నూతనంగా అందుబాటులోకి వచ్చిన ఈ అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ అత్యాధునిక పరికరాలతో సిద్ధంగా ఉండడం ద్వారా మరింతగా నాణ్యమైన ప్రాణరక్షణ సేవలు అందించగలదన్నారు.ఈ అంబులెన్స్‌లో వెంటిలేటర్, డిఫిబ్రిలేటర్, సక్షన్ అపరేటర్, మల్టీ పారా మానిటర్, వాల్యూమ్ ఇన్ఫ్యూషన్ పంప్, సిరంజ్ ఇన్ఫ్యూషన్ పంప్ వంటి ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయని.. అత్యవసర చికిత్సకు ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఫైరోజు బేగం, జిల్లా ఎన్టీఆర్ ట్రస్ట్ కోఆర్డినేటర్ శ్రీదేవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ మధుసూదన్, భవ్య హెల్త్ కేర్ లిమిటెడ్ పుట్టపర్తి డివిజన్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ మహేష్ , కదిరి డివిజన్ ఇన్‌చార్జి అబ్దుల్ హుస్సేన్, 108 అంబులెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కౌకుంట్లవద్ద రెండు ఆటోలు ఢీ-నలుగురికి గాయాలు

## -గాయపడిన వారికి స్థానిక పీహెచ్‌సీలో చికిత్స

**ఉరవకొండ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



కౌకుంట్ల గ్రామంవద్ద రెండు ఆటోలు ఢీకొనడంతో జరిగిన ప్రమాదం దృశ్యం

మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంవద్ద సోమవారం ఉదయం రెండు ఆటోలు ఎదురెదు రుగా ఢీకొనడంతో వాటిలో ప్రయాణిస్తున్న నలుగురు గాయపడ్డారు. స్థానికుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే... కణేకల్లు నుండి కౌకుంట్ల ద్రాక్ష పండ్లు అమ్మకానికి వెళుతున్న ఆటో, కౌకుంట్ల నుండి ఉరవకొండకు వెళుతున్న ఆటో పరస్పరం ఢీకొన్నాయి. దీంతో పెద్ద కౌకుంట్లకు చెందిన వృద్ధుడు మల్లికార్జునతోపాటు, సురేంద్ర, కణేకల్లుకు చెందిన ఇబ్రహీం, దిల్‌షాద్‌కు గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే వారిని పెద్ద కౌకుంట్ల పీహెచ్‌సీకు తరలించగా ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం తీవ్రంగా గాయపడిన వారిని జిల్లా కేంద్ర ఆసుపత్రికి మెరుగైన చికిత్సకై తరలించినట్లు సమాచారం. ఉరవకొండ యుపీఎస్ పోలీసులు ఘటనపై ఆరా తీస్తున్నారు.

# వైభవంగా వినాయక నిమజ్జన వేడుకలు

**అమరాపురం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

పరిధిలోని కెంకెర గ్రామంలోవడ్డే వినాయక సేవా సంఘం యూత్ ఆధ్వర్యంలో సోమవారం వినాయక నిమజ్జన వేడుకలు వైభవంగా నిర్వహించారు.వినాయకున్ని అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగు రంగుల పూలతో పాటు విద్యుత్ దీపాలతో అలంకరణ చేసిన ట్రాక్టర్లో వినాయకుని ప్రతిష్టాపన చేసి ప్రధాన వీధుల గుండా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామివారి నిమజ్జనం కార్యక్రమాన్నివడ్డే వినాయక సేవా సమితి సభ్యులు ఘనంగా నిర్వహించారు. వడ్డే కాలోనిలోని మహిళలు ప్రతి ఇంటి నుండి పాల్గొని విశేష పూజలు నిర్వహించారు.



వినాయకుని ఊరేగింపు దృశ్యం

# కొందరు ఉద్యోగులకు మేలు చేయడానికే డిజిటల్ చార్టు వేయడంలేదు

-ఆర్టీసీ డిపోలో ఎర్ర బ్యాడ్జీలు ధరించి ఏపీపీటీడీ కార్మిక పరిషత్ నిరసన

-ఎస్టీఐ వేధింపులను భరించలేకున్నామని అధికారుల చర్యలకు డిమాండ్



ఆర్టీసీ డిపో ముందు ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఏపీపీటీడీ కార్మిక పరిషత్ నాయకులు, సిబ్బంది

**ఉరవకొండ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

అధికారులు కొందరు ఉద్యోగులకు మేలు చేయడానికే డిజిటల్ చార్టు వేయడం లేదని ఏపీపీటీడీ కార్మిక పరిషత్ ఉరవకొండ డిపో అధ్యక్షులు బి.రామాంజినేయులు, కార్యదర్శి ఎ.వెంకటేశులు ఆరోపించారు. ఆర్టీసీ డిపోలో ఉద్యోగులకు డిజిటల్ చార్టు వేయాలని కోరుతూ వారు డిపో ఉద్యోగులు, కార్మికులతో కలిసి సోమవారం తెల్లవారుజామున ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిపోలో గత 06-12-23న డిజిటల్ చార్టు వేశారని ఇప్పటికీ దాదాపు రెండున్నర సంవత్సరాలు గడిచిపోయిందన్నారు. హెడ్ ఆఫీస్ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం నూతన డిజిటల్ చార్టు వేయాలని అయితే ఇక్కడి అధికారులు ఆలస్యం చేస్తున్నారన్నారు. డిపోలో ఎస్టీఐ రమణమ్మ వేధింపులకు అంతే లేకుండా పోయిందని నోటికొచ్చినట్లు బూతులు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెలవులు అడిగినా, ఇతరత్రా ఏదైనావిషయం గూర్చిప్రశ్నించినా ఇష్టమోచ్చినట్లు వ్యవహరిస్తున్నా రన్నారు. ఇక్కడ ఎస్టీఐ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అనేక పిర్యాదులు ఇవ్వడం జరిగిందని పై అధికారులు మందలించినా ఆమెలో మార్పు రావడం లేదన్నారు. తనతో పనిచేసే ఏడీసీలు, డీసీలను కూడా ఇష్టం వచ్చినట్లు తిడతారన్నారు. ఆమెఉద్యోగులను బానిసలుగాచూస్తున్నారని తానే యజమాని మిగిలిన వారందరూ తన పనివాళ్లుగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. ఆమెవేధింపులతో ఏడీసీలు, డీసీలు సెలవులో వెళుతున్నారని ఈ విషయమై డిపో మేనేజర్‌కు పలుమార్లు వినతిపత్రం సమర్పించినా ఎటువంటి చర్యలు తీసుకోకపోగా మీరే ఆమెతో మాట్లాడుకోండని ఉచిత సలహాలు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. డిజిటల్ చార్టు, ఎస్టీఐ వేధింపులపై చర్యలు తీసుకోని పక్షంలో వివిధ రూపాల్లో నిరసనలు కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' సభలో జనసేన జండాలు రెపరెపలాడాలి

## -జనసైనికుల సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్

**ఉరవకొండ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్

ఈనెల 10 అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభలో జనసేన పార్టీ జండాలు రెపరెపలాడాలని గ్రామాల నుండి పెద్ద ఎత్తున జనసైనికులు సభలో పాల్గొనాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం జన సైనికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ సభలో జనసేన మార్క్ కనబడాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు ఉప ముఖ్యమంత్రి హోదాలో పార్టీ అధినేత కొణిదెల పవన్‌కళ్యాణ్ తొలిసారి జిల్లాకు వస్తున్నారని ఆయనకు ఘన స్వాగతం పలుకుదామన్నారు. జన సైనికులు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారిని సభకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు, బెలుగుప్ప కన్వీనర్లు చంద్రశేఖర్, కేశవ, గోపాల్, సుధీర్, నాయకులు దేవేంద్ర, రాజేష్, మధు, అబ్దుల్లా, మల్లేష్‌గౌడ్, కృష్ణ, నీలకంత, శివ, రవినాయక్, ధనుంజయ్, సాయి, రఘు, అనీల్, మణి, రమణ, అభి, లక్ష్మన్‌చ శేఖర్, రమేష్, సోము తదితరులు పాల్గొన్నారు.

# ఏపిటిఎఫ్ రామగిరి మండల శాఖ కార్యవర్గం ఎన్నిక

**రామగిరి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**




ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

రామగిరి మండల ఏపీటీఎఫ్ శాఖ కార్యవర్గాన్ని సోమవారం రోజు జడ్పీ హైస్కూల్ కుంటిమద్దిలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా సానే రవీంద్ర రెడ్డి వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనంకి అశోక్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ బి.కే ముత్యాలప్ప, జిల్లా ఉపాధ్యక్షులు బలరాముడు, రాష్ట్ర కౌన్సిలర్ పి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఈ.ఆదిశేషు, అధ్యక్షులుగా కే.రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ఎ.హరిప్రసాద్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కొండప్ప, రామచంద్ర, ఎర్రిస్వామి, నాగరత్నమ్మ కార్యదర్శులుగా శేషు, వేణుగోపాల్, నిర్మల సూర్యప్రకాష్, నారాయణస్వామి జిల్లా కౌన్సిలర్స్ బాలయ్య, రవికుమార్, రామాంజనేయులు, లక్ష్మినారాయణ, మనోహర్, సునీత, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఇర్ఫాన్ సభ్యులుగా, ఆడిట్ కమిటీ సభ్యులుగా రాఘవ, నారాయణస్వామి, నాగభూషణ, విజయ, గంగాదేవి, వెంకటసుబ్బయ్య, భాస్కర్, నాగార్జున ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సానే రవీంద్ర రెడ్డి తెలియజేశారు. మండలంలోని ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించుటకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామాంజనేయులు, హరిప్రసాద్ తెలియజేశారు.

# సూపర్ సిక్స్-సూపర్ హిట్ బహిరంగసభను విజయవంతం చేయండి

**మడకశిర సెప్టెంబర్ 08 ప్రభాతవార్త;**



ర్రాష కుంచటిగ వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణ

రేపు జిల్లా కేంద్రమైన అనంతపురములో జరుగనున్న సూపర్ సిక్స్-సూపర్ హిట్ బహిరంగసభను విజయవంతం చేయాల్సింది గా రాష్ట్ర కుంచటిగ వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. అనంతపురములో జరుగు భారీ బహిరంగసభకు ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్, బిజేపి రాష్ట్రఅధ్యక్షులు మాధవ్‌లు విచ్చేస్తున్నా రని ఆయన తెలియజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో సూపర్ సిక్స్ హామీలన్నింటిని నెరవేరుస్తున్న సందర్భంలో నిర్వహిస్తున్న సూపర్ సిక్స్- సూపర్ హీట్ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని తేదేపా, బిజేపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

07ATP08_07ATP08.qxd 08-09-2025 PM 10:45 Page 1



## వాల్మీకులను ఎస్టీ కులంలో చేర్చాలి

- జిల్లా పర్యటనకు వస్తున్న సీఎం సభ లో వాల్మీకి కులస్తుల గురించి మాట్లాడాలి.
- రాజకీయ పార్టీలు వాల్మీకులను కేవలం ఓటు బ్యాంక్ గానే చూస్తున్నాయి.
- బహుజన యువసేన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రచర్ల హరి, భానుకోట శివ.



**విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వాల్మీకి కులసభ్యులు**

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త**

వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, అనంత జిల్లాకు సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి విచ్చేస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఆ సభలో వాల్మీకుల గురించి మాట్లాడి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా కేంద్రప్రభుత్వంమాట్లాడుతానని హామీ ఇవ్వాలని లేనిపక్షంలో సీఎం సభలో జిల్లాలోని వాల్మీకి కులస్తులు అందరితో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహిస్తానని బహుజన యువసేన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, అడ్వకేట్ చంద్ర చర్ల హరి, వాల్మీకి కుల సభ్యుడు భానుకోట శివ తెలిపారు. అనంతపురం లోని వాల్మీకి కళ్యాణ మండపం లో సోమవారం వాల్మీకి సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు వాల్మీకులను కేవలం ఓటు బ్యాంక్ గా చూస్తున్నాయి తప్ప, వాల్మీకులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో ఎటువంటి చోర్వ చూపడం లేదని, ఎన్నికల సమయంలో వాల్మీకులకు మేము అండగా ఉండి మేము అధికారంలోకి వచ్చిన తర్వాత తప్పకుండా వాల్మీకులను ఎస్టీ జాబితాలో పునరుద్దిస్తామని తెలియజేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాల్మీకులకు ఇచ్చిన హామీని పక్కన పెట్టి వాల్మీకులకు వెన్నుపోటు పొడవడం జరుగుతుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లోని వాల్మీకి బోయ కులం స్వాతంత్రం వచ్చినప్పుడు నుండి ఎస్టీ రిజర్వేషన్ ఉంది కొన్ని రాజకీయ శక్తులు మా రిజర్వేషన్ చట్ట విరుద్ధంగా తీసేశాయిప్రధాన పార్టీలు ఎప్పటికప్పుడు మాకు ఎస్టీ ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని తర్వాత మా సమస్యను పట్టించుకోవడం లేదు అలాగే బీసీ చట్టం తీసుకొస్తామని చెప్పారు ఆ చట్టాన్ని అమలు చేయలేదని, బీసీలకు 50 సంవత్సరాలు కి పింఛన్లు ఇస్తామని చెప్పారు దానిని అమలుపరచలేదు ఉత్తరాంధ్రలో వాల్మీకి బోయ లు ఎస్టీలుగా ఉన్నారు రాయలసీమలో వాల్మీకి బోయలు బీసీలుగా ఉన్నారు ఇదెక్కడి న్యాయం ఇచ్చిన హామీలను అమలుపరచలేదు అందుకనే అనంతపురంలో ముఖ్యమంత్రి సభను అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నా మన్నారు. అదేవిధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ అసెంబ్లీ సమావేశంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుతూ తీర్మానం చేసి ఆ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపి కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ అండ్ రాజ్యసభలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్రంలోని ఎంపీలు ఒత్తిడి తీసుకురావాలన్నారు. వాల్మీకుల ఎస్టీ జాబితా గురించి కేవలం రాష్ట్రంలోని అసెంబ్లీలో మాత్రమే మాట్లాడి, రాష్ట్రానికి చెందిన ఎంపీలు ఇదే విషయాన్ని పార్లమెంటులో గాని రాజ్యసభలో గాని మాట్లాడములేదన్నారు. అధికారంలోకి రాకముందు ఒక ఒక విధంగా, అధికారంలోకి వచ్చిన తరువాత ఒక విధంగా రాజకీయ పార్టీలు ప్రవర్తించడంజరుగుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ఇలా ఎంత కాలం వాల్మీకులను మోసం చేస్తారని నిలదీశారు. అదేవిధంగా జిల్లాలోని ఆర్డిటికీ యఫ్ సి ఆర్ ఏ ని పునరుద్దించే విధంగా కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడాలన్నారు. బహుజన యువసేన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అడ్వకేట్ చంద్ర చర్ల హరి, వాల్మీ కి సాంబ, భానుకోట శివ వాల్మీకి, వాల్మీకి శ్రీకాంత్ కుమార్, వాల్మీకి తిప్పయ్య, వాల్మీకి సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ ధన్ ఆరోగ్య యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

- మండల కో ఆర్డినేటర్ మొహిద్దిన్

**అమడగూరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



మొహిద్దిన్

మండలంలో పట్టాదారు పాసుపుస్తకం కలిగిన ప్రతి రైతు కిసాన్ ధన్ ఆరోగ్య యోజన, పాడి ఆరోగ్య పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్పోరేట్ సొసైటీ రెస్పాన్సిబిలిటీ అమడగూరు మండల కో ఆర్డినేటర్ మొహిద్దిన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మొహిద్దిన్ మాట్లాడుతూ ఈ పథకం యొక్క ప్రయోజనాలు 3 లక్షల వరకు ప్రమాద బీమా వుంటుందని, సంవత్సరానికి 5 వేల నుండి 25 వేల వరకు ఆరోగ్య బీమా, సంవత్సరానికి 50 వేల వరకు ధాన్య నష్ట పరిహారం 90 రోజుల తరువాత, భూమి లేని చిన్న కౌలు రైతులకు 2 సంవత్సరాలలో 24 వేల వరకు సహాయం, మహిళా రైతులకు వ్యవసాయ పరికరాలకు 30 శాతం వరకు తగ్గింపు, ఆర్గానిక్ ఫుడ్‌పై 40 శాతం వరకు తగ్గింపు, రైతులకు తక్కువ వడ్డీ రేట్లలో 5 వేల నుండి 1 లక్ష రూపాయలు వరకూ సహాయం, 10 లేక 15 మంది రైతులు ఒక కమిటీగా ఏర్పడితే గోశాల, తేనెట్టల పెంపకం, ఔషధాల పెంపకం, కోళ్ళ పెంపకం, గుడ్డు ఉత్పత్తి, ఫిషరీస్ సేంద్రియ పొలాల పాల ఉత్పత్తి కేంద్రం ఇలా అనేక రకాల వాటికి పెద్ద మొత్తంలో గ్రూప్ లోన్స్ ప్రయోజనం పొందవచ్చన్నారు. ఇవన్నీ సియస్ఆర్ ఫండ్స్ ద్వారా పొందడానికి పట్టాదారు పాసుపుస్తకం కలిగిన ప్రతి రైతు సభ్యత్వం చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏమైనా సందేహాలు వుంటే 9060757566కు సంప్రదించాలని ఆయన తెలియచేశారు.

## శ్రీచక్రభీమలింగేశ్వరునికి అభిషేకాలు

**పెద్దపప్పూరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



మండలంలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి సోమవారం ఉదయం అర్చకులు బాలసుబ్రమణ్యశర్మ పంచామృతాభిషేకాలు నిర్వహించి అనంతరం స్వామివారిని ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీఅశ్వత్థ నారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అశ్వత్థానికి తరలివచ్చి అశ్వత్థ నారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, సిబ్బంది గుర్రప్ప, అరుణ్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త

- డిఎంఅండ్‌హెచ్‌ఓ ఫైరోజా భేగం

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

సీజనల్ వ్యాధులు జ్వరం, దగ్గు, జలుబు తదితర వ్యాధులు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఫైరోజా భేగం ప్రజలకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని బీసి కాలనీ, బొడెద్దులపల్లి, రామిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో డిఎంఅండ్‌హెచ్‌ఓ ఫైరోజా బేగం పర్యటించారు. పరిసరాలు పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఇటీవల ఎక్కడ చూసినా దోమల వ్యాప్తి అధికంగా ఉందని దోమ కాటుకు గురైతే జ్వరాలు బారినపడే ప్రమాదం ఉందన్నారు. వాటి నుండి రక్షణ పొందేందుకు దోమతెరలు, ఇతర లిక్విడ్‌లు వాడి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. డిఎంఅండ్‌హెచ్‌ఓ వెంట డాక్టర్ భానుప్రకాష్‌తో పాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

## రైతులందరికి యూరియా అందిస్తాం

- ఏడిఏ సనావుల్లా



**సమావేశంలో మాట్లాడుతున్న ఏడిఏ సనావుల్లా**

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

వరి, మొక్కజొన్న ఇతర పంటలు సాగుచేసి యూరియా అవసరమున్న రైతులందరికి విడతల వారిగా యూరియా అందిస్తామని కదరి ఏడిఏ సనావుల్లా తెలిపారు. సోమవారం స్థానిక రైతు సేవా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతుకు అవసరమైన మేరకు యూరియా అందిస్తామన్నారు. మండలానికి అవసరమున్న మేరకు ఇండెంట్ నువ్యవసాయ శాఖ అధికారులకు పంపామన్నారు. అల్లాపల్లి, ఇనగళూరు, వెంకటాపురం, ఓడిసి-1 రైతు సేవా కేంద్రాలకు రెండుమూడు రోజుల్లో యూరియా వస్తుందన్నారు. టోకెన్ పద్ధతిన బయోమెట్రిక్ ఆధారంగా రైతులకు పంపిణీ చేస్తామన్నారు. ఎమార్పీ ధరల కంటే అధికంగా ఎరువులు అమ్మాలని, షాపుల వద్ద స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలని, డీబిటి మిసిన్ మేరకు మాత్రమే స్టాక్ ఉండాలని, ఎక్కువ, తక్కువ ఉన్న, అనధికారికంగా గోడౌన్‌లను నిర్వహిస్తున్న షాపులను షీజ్ చేస్తామని ఫర్టిలైజర్స్ షాప్ యాజమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ నిబంధనలు ఎవరూ పాటించకున్నా రైతులు వ్యవసాయధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. అదే విధంగా విఏఏలతో సమావేశం నిర్వహించి ఈ నెల ఆఖరులోగా రైతులు సాగు చేసిన పంటలకు ఈ క్రాప్ బుకింగ్ పూర్తిచేయాలన్నారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారి నయాజ్, విఏఏలు ఆంజనేయులు, హనుమంతరెడ్డి, రమణప్ప, అపర్ణ, శ్రీలత, నిర్మలా, మెంతాజ్ భాను, సుధాకర్, వపన్, వాణి తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ సభను సూపర్ హిట్ చేద్దాం

- పిలుపునిచ్చిన జనసేన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



**జనసేన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు**

ఈ నెల 10న అనంతపురంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సూపర్ సిక్స్ సభను సూపర్ హిట్ చేయడానికి కూటమి పార్టీల నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మేకల ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి కొండబోయిన సతీష్‌లు పిలుపునిచ్చారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పత్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు సోమవారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా ఉన్నప్పటికి ప్రజలు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా అమలు పరచిందన్నారు. ఈ సభకు సిఎంతో పాటు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఇతర మంత్రులు హాజరువుతున్నారన్నారు. కనుక మండలంలో టిడిపి, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

## వీధి కుక్కల బారి నుండి రక్షణ కల్పించండి



**ఎంపీడిఓకు వినతిపత్రం ఇస్తున్న ప్రజలు**

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

చిన్నారులు, వృదుధలు, ఒంటరిగా వెళుతున్న మనుషులే లక్ష్యం చేసుకుని దాడి చేసి గాయపరుస్తున్న వీధి కుక్కల నుండి రక్షణ కల్పించాలని ఓడిసి పట్టణ ప్రజలు సోమవారం తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపిడీఓ శివరాంప్రసాద్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను బయబ్రాంతులకు గురిచేస్తూన్నాయన్నారు. ప్రధానంగా చిన్నారులు, వృద్ధులు బజారులోకి రాలేని పరిస్థితులు మండల కేంద్రంలో ఉన్నాయన్నారు. దాదాపు 150 వరకూ కుక్కలు ఉంటాయని వీటిని ఇతర పునరావాస కేంద్రాలకో లేదా మరో చోటుకో పంపి ప్రజలను కుక్కల బారి నుండి రక్షించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు లడ్డూ బాబ్జాన్, జాహీర్, బొడ్డు నాగరాజు, షాను, గోపినాథ్, సుధీర్, రవీంద్రారెడ్డి, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సక్రమంగా ఎరువులు సరఫరా చేయాలి



**తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు**

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

రైతులకు సక్రమంగా ఎరువులు సరఫరా చేయాలని తాడిపత్రి సిపిఐ మండల కార్యదర్శి నాగరంగయ్య ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్, అగ్రికల్చర్ అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య, పెద్దపప్పూరు సిపిఐ మండల కార్యదర్శి చింతా పురుషోత్తం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్లాక్ మార్కెటింగ్ అరికట్టాలని డిమాండ్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర పాలక ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. కూటమి నాయకులు అధికారంలోకి రాకముందు రైతే రాజు రైతు లేనిది రాజ్యము లేద అని గొప్ప ప్రగల్బాలు చెప్పడం జరిగిందని అధికారంలోకి వచ్చిన తరువాత చెప్పిన ఆ మాటలన్నీ ఆవిరి నీటిమూటలుగా మారుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలపై దృష్టి సారించి రైతుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలన్నారు. నప్రత్యామ్నాయ విత్తనాలు రైతులకు ఉచితంగా అందించాలి, యూరియా రైతులకు అందుబాటులో వుండాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యుత్తు చట్టం 2022ను ఉపసంహరించాలని, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం నారాయణరెడ్డి, మహిళా నాయకురాలు రామలక్ష్మమ్మ, గోపాలు, కుల్లాయప్ప, దస్తగిరి, ముక్కన, మునెమ్మ, వెంకటరాముడు, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగసభను విజయవంతం చేద్దాం



**కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జెసి అశ్మిత్‌రెడ్డి**

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

ఈ నెల 10వతేదీన అనంతపురంలో నిర్వహించనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగసభను విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తాడిపత్రి పట్టణంలోని జె.సి స్వగృహంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డితో పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి, తాడిపత్రి నియోజకవర్గ పరిశీలకులు ఏరాసు ప్రతాప్‌రెడ్డిలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభను దిగ్విజయం చేసేందుకు తాడిపత్రి నుండి దాదాపు 25 వేల మంది జన సమీకరణ చేస్తున్నందున ప్రతి ఒక్కరు బాధ్యతగా పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఎమ్మెల్యే జె.సిని కలిసిన శాలివాహన సంక్షేమ సంఘం చైర్మన్



**ఎమ్మెల్యే జెసికి గణేషుని చిత్రపటం అందచేస్తున్న దృశ్యం**

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిని సోమవారం ఆయన స్వగృహంలో ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం చైర్మన్ పి.ఈశ్వర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఎమ్మెల్యే జె.సి అశ్మిత్ రెడ్డితో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాలివాహన సంక్షేమ సంఘం డైరెక్టర్ కె.వెంకటసుబ్బయ్య, కుమ్మర సంఘం ప్రముఖులు పాల్గొన్నారు.

## 21వవార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్



**సమస్యలను తెలుసుకుంటున్న కమీషనర్ శివరామకృష్ణ**

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

పట్టణంలోని 21వవార్డులో మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. చెత్తా చెదారాన్ని డ్రైనేజీల్లో వేయకుండా ఇంటి వద్దకు వచ్చే మున్సిపల్ చెత్త వాహనాల్లో వేయాలని ఆయన కాలనీవాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 21వవార్డు కౌన్సిలర్ హుసేన్‌బాష, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం, జొన్నలు సీజ్

- కేసు నమోదు



**పిడిఎస్ బియ్యాన్ని సీజ్ చేసిన దృశ్యం**

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లికాలనీలో అక్రమంగా నిల్వ వుంచిన పిడిఎస్ బియ్యం, జొన్నలను సోమవారం రెవెన్యూ అధికారులు, విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. ఇందులో భాగంగా నిందితుడు నాగార్జున ఇంటి నుండి 99 సంచుల పిడిఎస్ బియ్యం ( దాదాపు 45.7 క్వింటాళ్లు), 50 సంచుల జొన్నలు (దాదాపు 18.50 క్వింటాళ్లు) స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు తహశీల్దార్ జి.సోమశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## పథకాలు అమలు చేయడంలేదని వినతి

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



**వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం**

తాడిపత్రి ఎలక్ట్రీషన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ వారు సోమవారం ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ బోర్డు చైర్మన్ వాలవల మల్లికార్జునరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అన్ని రకాల పథకాలు ఏవి కూడా సంక్షేమ బోర్డు అమలు చేయడం లేదని వినతిపత్రం అందచేశారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్దరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి ఎలక్ట్రీషన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సి.బాబా. సెక్రెటరీ టింకర్ హుస్సేన్‌బాష, రంగనాథబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి - సిపిఐ

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

మండలంలోని ఇల్లులేని అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని సిపిఐ నాయకులు సోమవారం తహశీల్దార్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు 3 సెంట్లు ఇంటి నివేసస్థలం ఇస్తామని మాట ఇచ్చి దాదాపు సంవత్సర కాలం గడిచిపోయిందన్నారు. ఇచ్చి మాటకు కట్టుబడి ప్రభుత్వం తక్షణం ఇల్లు లేని పేదలను గుర్తించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఫర్టిలైజర్ షాపుల వారు ఎరువలు అధిక ధరలకు అమ్ముతున్నారని, యూరియాను కర్నాటకకు తరలిస్తూ స్థానిక రైతులకు యూరియా కొరతను సృష్టిస్తున్నారంటూ, ఉపాధి కూలీలకు బిల్లులు చెల్లించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చలపతి నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు పూల శ్రీనివాసులు, నాయకులు రవికుమార్, రామచంద్ర, సుధాకర్, మహిళా కార్యదర్శి రత్నాబాయి తదితరులు పాల్గొన్నారు.

## అతిక్రమణపై చర్యలు తీసుకోరెందుకు..?

- భూ ఆక్రమణపై గ్రామస్థుల ఫిర్యాదు



**ఫిర్యాదుకు స్పందించి క్షేత్రస్థాయి విచారణకొచ్చిన రెవెన్యూ అధికారి**

**యాడికి(తాడిపత్రి), సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

తాము చాలా ఏళ్లుగా ఒక ఎకరం భూమిని సాగు చేస్తున్నామని, సదరు భూమిని ఆక్రమించుకుంటున్న వారిపై విచారణ చేసి న్యాయం చేయమని మూడు నెలలుగా తిరుగుతున్నా రెవెన్యూ అధికారులు ముప్పతిప్పలు పెడుతున్నారని మండలంలోని బోయరెడ్డిపల్లికి చెందిన రైతు రాఘవేంద్ర వాపోయాడు. యాడికిలో 2025, మే 16న నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసినా అధికారులు తగిన చర్యలు తీసుకోక పోవడంతో మరోసారి కొందరు వ్యక్తులు నిబంధనలను అతిక్రమించి తాము అను భవంలో ఉన్న భూమిని దౌర్జన్యంగా దున్నేశారని మండల స్థాయి పీజీఆర్ఎస్‌లో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు వద్ద ఆవేదన వ్యక్తం చేశాడు. అప్పటికే అర్జీదారుడైన రాఘవేంద్ర అనుభవంలో ఉన్న భూమిని మినహాయించి మిగిలిన భూమిని ఓ మాజీ సైనికునికి సైనిక కోటా కింద ఇవ్వవచ్చని తాము ఉన్నతాధి కారులకు ప్రతిపాదనలు పంపినట్లు, వీఆర్వోను క్షేత్రస్థాయికి పంపి నిజానిజాలను పరిశీలిస్తామని డీటీ బాధితునికి భరోసానిచ్చారు. వెంటనే వీఆర్వోను క్షేత్రస్థాయికి పంపి వాస్తవాలను విచారించాలని డీటీ ఆదేశించడంతో వీఆర్వో బోయరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుని భూమిలో సేద్యం చేసిన విషయాన్ని రూఢీ చేసుకున్న వీఆర్వో తమ పై అధికారులకు నివేదిస్తానని బాధితునికి హామీనిచ్చి వెళ్లారు. తహసీల్దార్ సీఎం పర్యటన విధుల్లో ఉండటంతో నిర్ణయం వాయిదా పడిందని, ఆయన వచ్చాక తదుపరి చర్యలు తీసుకుంటామని డీటీ పేర్కొన్నట్లు బాధితుడు రాఘవేంద్ర తెలిపాడు.

## వినూత్నం..విజయభాస్కరుని విజయానుభూతి..!



**స్ఫూర్తిదాత విజయభాస్కర్‌రెడ్డిని సత్కరిస్తున్న ఉపాధ్యాయ బృందం**

**యాడికి(తాడిపత్రి), సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

పుట్టిన చోటే చదువుకోవడం, చదివిన చోటే ఉద్యోగం సంపాదించడం, ఉద్యోగం పొందిన చోటే పదోన్నతి పొందడం, పదోన్నతి పొందిన చోటే పదవీ విరమణ పొందడం నిశ్చయంగా ఓ మధురానుభూతే అని చెప్పవచ్చు. స్థానిక విశ్రాంత ప్రధానోపాధ్యాయులు విజయభాస్కరరెడ్డి ఆ అనుభూతిని సొంతం చేసుకోవడం విశేషం. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అందుబాటులో లేకపోవడంతో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం సోమవారం ఆయనను ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించింది. యాడికికి చెందిన విజయభాస్కర్ రెడ్డి ఇదే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదివారు. ఇక్కడే ఉపాధ్యాయ ఉద్యోగం సంపాదించి మొదటిసారిగా ఇదే పాఠశాలలో బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని పలు పాఠశాలల్లో విధులు నిర్వహించిన తర్వాత పదోన్నతిపై ప్రధానోపాధ్యాయులుగా తిరిగి ఇదే పాఠశాలకు రావడం జరిగింది. చివరిగా పదవీ విరమణ పొందే సమయంలోనూ ఇక్కడే ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తుండటం విశేషం. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో ఇంత అవినాభావ సంబంధం ఏర్పడటంతో ఆయనను ఆదర్శంగా తీసుకొని పలువురు విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయనను ప్రత్యేకంగా తరచూ గౌరవిస్తుంటారు. అందులో భాగంగానే సోమవారం కూడా పలువురు ఉపాధ్యాయులు ఆయనను ప్రత్యేకంగా గౌరవించి ఆయనతో మొక్కలు నాటించారు. లయన్స్ క్లబ్ సభ్యునిగా సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్న ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్నులు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారామాంజినేయులు, ఉపాధ్యాయులు శ్రీనివాసయాదవ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రోత్సహించారు..ప్రోత్సాహం మరిచారు..!

- పశువుల కొట్టం..కొందరికిష్టం..కొందరికి కష్టం
- సాయం కోసం పాడిరైతులకు తప్పని ప్ర'దక్షిణ'

**యాడికి(తాడిపత్రి), సెప్టెంబరు 8, ప్రభాతవార్త**



**ఎంపీడీవోకు విన్నవించుకోవడానికి వచ్చిన బాధిత పాడిరైతులు**

పశువుల కొట్టం(క్యాటిల్ షెడ్డు) నిర్మాణం చేపట్టే పాడిరైతులను ప్రోత్సహించ డానికి ప్రభుత్వం ఒక్కో పాడిరైతుకు రూ. 2.30 లక్షలు చేయూతనిస్తోంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అందించే ఈ ఆర్థిక సాయం అందక కొందరు పాడిరైతులు కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగు తున్నారు. ప్రభుత్వం సకాలంలో భరోసా అందించకపోతుందా అనే నమ్మకంతో అప్పులు చేసి ఈ పశువుల కొట్టం నిర్మాణాలు పూర్తి చేసుకున్నారు. అయితే అధికారులు అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తుండటంతో పాడి రైతులు సోమవారం ఎంపీడీవోకు విన్నవించుకోవడానికి పల్లెల నుంచి మరోసారి వచ్చారు. ఎంపీడీవో సెలవుపై వెళ్లడం, ఇన్‌ఛార్జి ఎంపీడీవో పీజీఆర్ఎస్‌లో ఉండటంతో ఏపీవో మద్దిలేటికి తమ సమస్యలను ఏకరువు పెట్టారు. యాడికి మండల వ్యాప్తంగా 48 పశువుల కొట్టాలు మంజూరు కాగా.. ఆర్థిక సాయంలో కొందరికి పూర్తిగా, మరి కొందరికి అసంపూర్తిగా, ఇంకొందరికి ఏ మాత్రం అందని పరిస్థితి నెలకొంది. 13 మంది పాడిరైతులు తమకు ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఆర్థిక సాయం అందలేదని, అధికారులను అడిగితే ఆశలు కల్పిస్తున్నారు తప్ప ఆర్థిక సాయమందించేలా చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తమ సమస్యపై దృష్టి సారించి ఆర్థిక సాయ మందేలా చర్యలు తీసుకోవాలని వెంగన్నపల్లికి చెందిన రాజేశ్వరరెడ్డి, నాగమ్మ, కోనుప్పలపాడుకు చెందిన రామకృష్ణ, చంద్రమోహన్, ఓబుళాపురానికి చెందిన సౌజన్య, చిక్కేపల్లికి చెందిన రమణమ్మ, పిన్నేపల్లికి చెందిన లోకేష్‌నాయుడు, చందనకు చెందిన రాజేశ్వరి, పచ్చారుమేకల పల్లికి చెందిన చలపతి, రాయలచెరువుకు చెందిన నాగప్రసాద్ తదితర బాధిత పాడి రైతులు కోరుతున్నారు.

## రేకులషెడ్డులోకి దూసుకెళ్లిన లారీ

- సెక్యూరిటీ గార్డ్ దుర్మరణం





**మృతి చెందిన మస్తాన్‌ను తరలిస్తున్న దృశ్యం, మస్తాన్ (ఫైల్‌ఫోటో)**

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన మస్తాన్ (50) అనే వ్యక్తి సోమవారం లారీ ప్రమాదంలో మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నాయి. మస్తాన్ హైవేలో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తుండేవారు. తాడిపత్రి మండలం బుగ్గ వద్ద రోడ్డు పక్కన వున్న రేకులషెడ్డులో మస్తాన్ నిద్రిస్తుండగా అదే సమయంలో నంద్యాల వైపు నుండి తాడిపత్రి వైపు వస్తున్న లారీ వేగంగా వచ్చి రేకులషెడ్డులోకి దూసుకెళ్లి అందులో వున్న మస్తాన్‌పై వెళ్లడంతో సంఘటనా స్థలంలోనే మస్తాన్ మృతి చెందాడు. మస్తాన్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

